Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 157 పేజీలు 8 వెల : 5 శనివారం 13 డిసెంబర్ 2025




## పర్సనల్ రైట్స్ కాపాడండి

### ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్



న్యూఢిలీ: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పర్సనల్ రైట్స్ కాపాడుకోవడానికి న్యాయస్థానంలో పవన్ తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది హైకోర్టు. ఈ సందర్భంగా సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘించే విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రచారం జరుగుతోందని పిటిషన్‌లో పేర్కొనడంతో, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**



**అల్లూరిజిల్లా:** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు.



**డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం**

**పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు**

**బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**

**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**

**పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

## రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం

నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్ ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి



కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్

విశాఖపట్టణం: ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## విజన్‌తో ముందుకెళ్తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం

**•అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి**

**•గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం**

**•కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**

**విశాఖపట్టణం:**ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు

అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం



**44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు.



## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం**

**జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ**

## తప్పుడు ఆరోపణలు చేస్తే



బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు.

**ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా**

**బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా**


**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు**

**పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా**

**తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు**

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు**

**వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్**



## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**

అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య



## లోకాయుక్త అమలులో విఫలం

**మరోమారు దీక్షకు అన్నా హజారే నిర్ణయం**

స్వగ్రామం రాలేగావ్ సిద్దిలో 30న దీక్ష

2లో..

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

న్యూఢిల్లీ: చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం




తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

హైదరాబాద్: పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం



తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

హైదరాబాద్:ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్గీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను
దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.
వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట
పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

న్యూఢిల్లీ:ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది.ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# లోకాయుక్త అమలులో విఫలం

పుణె: మరోమారు నిరాహారదీక్షకు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే సిద్దమవుతున్నారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష
చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి



ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి సుమోటోగా విచారణకు సిద్ధం

న్యూఢిల్లీ:విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్‌లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్‌లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్‌లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్‌లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది. ÷÷-లట్‌ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷-లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానల్ సభ్యులను పంపించింది. ÷÷-లట్ ఆపరేషన్స్, చెల్లింపులు, ప్యాసెంజర్‌లకు సహాయం అందించడం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది. ఇక ఇండిగో వ్యవహారాలను పర్యవేక్షించేందుకు డిప్యుటేషన్‌పై వెళ్లిన నలుగురు ఫ్లైట్ ఆపరేషన్ ఇన్‌స్పెక్టర్‌లపై కూడా వేటు పడింది. దీంతో పాటు సంస్థలోని సిబ్బంది నిర్వహణ, విధుల కేటాయింపు, డ్యూటీలకు సంబంధించిన కొత్త నిబంధనల కోసం సంస్థ ఏమేరకు సంసిద్ధంగా ఉందో తేల్చేందుకు నలుగురు సభ్యులతో ఓ కమిటీని కూడా ఏర్పాటయ్యింది.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

ఉత్తేజిత దినపత్రిక



# రెండు నెలల్లో ఈట్ స్ట్రీట్ ను అందుబాటులోకి తెస్తాం.

**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 12.**

ఈట్ స్ట్రీట్ పనులు అన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ పౌంటైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లోని షాపులను వేలం (ఆక్షన్) ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# పట్టణ ప్రజలు బి.పి.ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ బేబీ



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్. డిసెంబర్.12**

నంద్యాల జిల్లా నందికోట్కూరు పుర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకంలోని బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి.పి.ఎస్) 2025కు సంబంధించి జి.ఓ.ఎం.ఎస్ నెం.225 తేది 12-11-2025 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ బేబీ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం నుండి అనుమతులు పొందని భవనాలు, అలాగే భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చని చెప్పారు. 01-01-1985 నుండి 31-08-2025 మధ్యకాలంలో నిర్మించిన భవనాలకే బి.పి.ఎస్ వర్తిస్తుందని, ఈ పథకానికి చివరి తేది 11-03-2026 కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలు, సందేహాల కోసం కార్యాలయ పనివేళల్లో పట్టణ ప్రణాళికా విభాగాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి, మున్సిపాలిటీ మేనేజర్ స్పృహలత పాల్గొన్నారు.

# నందికొట్కూరులో అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్లక్ష్యం బహిర్గతం జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీలు..



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్. డిసెంబర్12 డిసెంబర్**

నందికొట్కూరు పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్లక్ష్యంపై వచ్చిన ప్రజా ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ నజిరున్, %ూూ% దినకరణ్ హెల్త్ సెంటర్‌లోని విభాగాలు, రికార్డులు పరిశీలించి సిబ్బంది హాజరు, సేవలపై సమీక్ష జరిపారు.ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారాల్లో "సెలవు" పేరుతో హెల్త్ సెంటర్ తాళాలు వేసి మూసివేస్తున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన స్థానిక వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా వెంటనే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ చాంద్ బాషా మాట్లాడుతూకూటమి ప్రభుత్వం రూ.1.కోటి 10 లక్షల రూపాయల వ్యయంతో పేద, మధ్యతరగతి ప్రజల కోసం అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, కానీ సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆదివారాల్లో హెల్త్ సెంటర్‌కు తాళాలు వేయడం అనేది ప్రజల ఆరోగ్య సేవలకు అన్యాయం అని పేర్కొంటూ, పరిస్థితిని సరిచేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు.

# ఎంపీడీవో కార్యాలయం లో గ్రీవెన్స్ డే

**:ప్రజల అర్జీలను తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 12 :**



ప్రజల కోసమే ప్రభుత్వం ప్రజలు వారి సమస్యలపై ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా మిడుతురు ఎంపీడీవో కార్యాలయం నిర్వహించిన గ్రీవెన్స్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కాకు మిద్తురు మండల పరిధిలో నుండి తరలి వచ్చిన ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి ప్రజల అర్జీలను స్వీకరించి, తక్షణమే ఆయా సమస్యలపై చర్యలు తీసుకొవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, మండల టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయం, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో బందరు పోర్టు సిద్ధం

**బందరు:** పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే సంవత్సరం నాటికి ఈ పోర్టు అందుబాటులోకి రానుందని తెలిపారు. 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసి.. కార్యకలాపాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు శనివారం నాడు మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో బందరు పోర్టు సిద్ధం అవుందని వెల్లడించారు. ఈపోర్టు ఏపీకి మాత్రమే కాక తెలంగాణ అవసరాలను కూడా తీరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మచిలీపట్నం పోర్టును రూ.5,500 కోట్లతో నిర్మిస్తున్నారు. దీనిలో మొత్తం 16 బెర్తులుండగా.. మొదటి దశలో 4 బెర్తులను అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికి అన్ని విభాగాల్లో.. సుమారు 47 శాతం వరకు పనులు జరిగాయని తెలిపారు. పోర్టు నిర్మాణం వచ్చే సంవత్సరం నాటికి పూర్తి కావాలంటే.. పనుల్లో మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించనుండంతో.. హైదరాబాద్ మార్గంతో పాటు పోర్టును కలిపేలా నేషనల్ హైవేలు, రైలు, రోడ్డు రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు.

అలానే గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ పనుల్లో సెప్టెంబర్ చివరి నాటికి పురోగతి లేకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తామని కాంట్రాక్ట్ సంస్థను హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉందని.. అలాంట ప్పుడు పనుల్లో జాప్యం చేయడం తగదని తెలిపారు. అయితే బందరు పోర్టును ఈ సంవత్సరం అక్టోబర్ నాటికే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత సంవత్సరం తెలిపారు. అయితే నిర్మాణ పనులు అనుకున్నంత వేగవంతంగా సాగకపోవడంతో అది సాధ్యం కాలేదు. గతంలో చంద్రబాబు నాయుడు బందరు పోర్టు నిర్మాణం గురించి మాట్లాడుతూ.. బందరు పోర్టు నిర్మాణం పూర్తి అయ్యి.. కార్యకలాపాలు ప్రారంభిస్తే.. మచిలీపట్నం ఎంతో అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు రాజధాని అమరావతికి దగ్గరగా ఉండటం వల్ల అన్ని సదుపాయం కల్పిస్తామన్నారు. ఈపోర్టు ఏపీ, తెలంగాణలతో పాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడు తుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు కోసం ఏళ్ల పాటు ఉద్యమాలు నడిచాయని చంద్రబాబు గుర్తు చేశారు. వీటన్నింటిని గుర్తించి తాను పోర్టు ప్రారంభిస్తే.. ఆ తర్వాత వచ్చిన పాలకులు.. విధానాలు మార్చి దీన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తేస్తామని చెప్పుకొచ్చారు. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని తెలిపారు.

# మెయిన్ రోడ్డులో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

**: సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పిక్కిలి వెంకటేశ్వర్లు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 12 :**




శుక్రవారం నాడు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ. పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు మాసాలు కావస్తున్న మున్సిపాలిటీలకు నిధులు కేటాయించడంలో విఫలం చెందిందని ఆయన మండిపడ్డారు
ప్రజల ఇంటి పన్నులతోనే మున్సిపాలిటీ సిబ్బంది జీతభత్యాలు మీనా ఆధారపడి నడుస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు ఇంటి పన్నులు కోట్ల రూపాయలు ప్రజలు కడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు దాదాపు రెండు కోట్ల రూపాయల మేర ప్రభుత్వము మున్సిపాలిటీకి బకాయిలు ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పన్నుల బకాయిలను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని అదేవిధంగా కర్నూలు గుంటూరు పాత రహదారి పట్టణంలోని.రోడ్డు కొత్త బస్టాండ్ నుండి జమ్మి చెట్టు వరకు డివైడర్ రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించాలని. తక్షణమే టెండర్లకు పిలిపించి డివైడర్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు . అదేవిధంగా పట్టణంలోని మెయిన్ రోడ్లలో పగిడాల రోడ్డు మిడుతూరు రోడ్డు ఎస్ఎస్ఆర్ నగర్ బైపాస్ రాజా వీధి ఏబీఎన్ పాలెం సిఎస్ఐ పాలెం హాజనగర్ పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి అల్లూరు రోడ్డు సర్కిల్ తదితర కాలనీలో ఇంటి కుళాయిలకు సిమెంట్ రోడ్లను కటింగ్ చేసి రోడ్లు వేయకుండా వదిలి వేయడంతో వాహనదారులకు ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారు. దీనికి తోడు పట్టణంలో ఎక్కడ చూసినా అనుమతులు లేని వీధికి నాలుగు ఐదు స్పీడ్ బ్రేకర్లు వేయడంతో టూ వీలర్ బైక్ వెనుక ఉన్నవాళ్లు క్రిందపడి ప్రమాదాల గురై పరిస్థితి ఏర్పడిందన్నారు ఎన్నికల ముందర ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పేదలందరికీ ఉచిత కుళాయిలు ఇస్తామని హామీని ఇచ్చారని ఇంతవరకు నెరవేర్చలేదు అన్నారు.మున్సిపాలిటీలో వ్యక్తిగతంగా ఇంటికి కులాయి వేపించుకోవాలంటే 10.000 6000 డిపాజిట్ చేస్తేనే నీటి . కుళాయిలు వేసే పరిస్థితి . లేదన్నారు ఇప్పటికే పట్టణంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలు ఇంటి పన్నులు నీటి పన్ను పెరిగే ధరల భారంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే బిపిఎల్ సర్వే ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి గతంలో 200 రూపాయలకే కుళాయి కనెక్షన్ ఇచ్చారని ఆ జీవోను తక్షణమే అమలు చేసి ప్రతి ఒక్కరికి 200 రూపాయల కులాయి కనెక్షన్ ఇవ్వాలని తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. లేకపోతే పట్టణ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో. మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి. లింగాల నాగలక్ష్మి.ముత్తు జాబి. పి మణి కుమారి. జై మంజుల
జిల్లా నాయకులు లింగాల శ్రీనివాసులు కాటేపోగు సోమన్న టీ నరసింహులు ఎస్ మహబూబ్ బాషా చాకలి లింగస్వామి మండల నారాయణ..రామకృష్ణపాల్గొన్నారు.

# 'చోటే భాయ్'ని కాపాడుతున్న 'బడే భాయ్'..



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటన జరిగి 200 రోజులు దాటినా కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురి మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. ఇంకా కుటుంబాలకు ఎలాంటి పరిహారం కూడా చెల్లించలేదంటూ ఎక్స్ వేదికగా నిలదీశారుకాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదంటు కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని కాపాడుతున్నారంటూ దుయ్యబట్టారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున,
ఆ ఆరు కుటుంబాలకు
న్యాయం జరిగేలా చూస్తాం.
ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తాం.
కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు మేము సమాధానాలు రాబడతాం" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# మరో పోరాటం తప్పదు..

హైదరాబాద్:రెండేళ్లుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుంటున్నా రేవంత్ సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరుబాట అంటూ పీడీఎస్‌యూ రూపొందించిన బిగ్ డిబేట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు అని నిలదీశారు.సోమవారం నుంచి నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్‌లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. 'అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదని అన్నారు.



# తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు..

## హాజరు కాని చంద్రబాబు




**తిరుపతి:** వేదికగాల జాతీయ మహిళా సాధికారత సదస్సు ప్రారంభమైంది. ఆదివారం నుంచి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో 'వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం' అనే నినాదంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన రద్దయ్యింది. ఈ సదస్సులో చట్టసభల్లో మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నారు. పార్లమెంట్ మాత్రమే కాక దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సుమారు వంద మంది మహిళా ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో ఈ కార్యక్రమం మొదలయ్యింది. 'వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం' అనే నినాదంతో ఈ సదస్సును నిర్వహించబోతున్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. తిరుపతి నగరంలోని రాహుల్ కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు ఈ జాతీయ సదస్సు కొనసాగనుంది.

ఈ సదస్సుల్లో చట్టసభల్లో మహిళా ప్రజాప్రతి నిధులకు ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లు, ఇబ్బందులు ఏంటి.. వాటిని అధిగమించడంలో మహిళా సాధికారత పాత్రపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, దగ్గుబాటి పురందేశ్వరి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సుకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంట్ కమిటీ (మహిళా సాధికారత) ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సు అనంతరం వారు చంద్రగిరి కోటను సందర్శించనున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ సదస్సులో పాల్గొనడం కోసం ఆయన నేడు తిరుపతి రావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల చంద్రబాబు పర్యటన రద్దయినట్లు అధికారులు తెలిపారు. అమరావతి-తిరుపతి మధ్య ఆకాశంలో దట్టమైన మేఘాలు అలముకొని ఉండటంతో ఏవియేషన్ అధికారులు చంద్రబాబు పర్యటనకు క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో ఆయన పర్యటన రద్దయింది. దీంతో ఆయన తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత సదస్సులో పాల్గొనడం లేదు.

తమ ప్రభుత్వం మహిళా సాధికారత సాధించేందుకు అనేక స్కీములు తీసుకొచ్చిందని.. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. బేటీ బచావో-బేటీ పడావో, మహిళా సమ్మాన్ నిధి సహా అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. జాతీయ తొలి మహిళా సాధికారత సదస్సులో పురందేశ్వరి మాట్లాడుతూ.. అనేక మంది మహిళలు సామాజిక అడ్డంకులను అధిగమించి మరీ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

# ఇంటర్నల్ స్క్వాడ్ బి 23.62 లక్షల విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల...

సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ విజయ మోహన్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు డిసెంబర్ 12 శుక్రవారం ఎరువుల దుకాణం తనిఖీల్లో భాగంగా ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న కిసాన్ మాల్ 20.86 లక్షలు, శ్రీ మంజునాథ ట్రేడర్స్ 1.67 లక్షలు, మరియు మారుతీ ఫెర్టిలైజర్స్ 1.09 లక్షలు విలువలు చేసే ఎరువులు "ఓ" ఫామ్ ఇన్పూడింగ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారు కావున అమ్మకాలు నిలుపుదల చేయడ మయినది.ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ,పత్తికొండ విజయ్ మోహన్ .ఇందువెంట సహాయ వ్యవసాయ సంచాలకులు ,ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి . మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు, ఎం.శివశంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు ఎం.శివ శంకర్, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు

## దివ్యాంగుల సంక్షేమ ప్రదాత -దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత-ప్రజా సమస్యలపై ఉద్యమించే ఉద్యమ సారథి పద్మశ్రీ మంద కృష్ణ అన్న గారికి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు డిసెంబర్,12, శుక్రవారం నియోజకవర్గ ప్రజల తరపున స్వాగతం -సుస్వాగతం పలుకుతూ...డిసెంబర్ 13న ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే కృష్ణన్న సభకు భారీగా అంబేద్కర్ భావజాలలు కలిగినటువంటి వ్యక్తులు తరలి రావాలని విజ్ఞప్తి చేసుకుంటున్న. స్థలం మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ డిసెంబర్ 13 సమయం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 1:00 వరుకు తప్పక ఈ సభకు హాజరుకావాలని పేరుపేరునా విజ్ఞప్తి చేసుకుంటున్నాను.
పందికోన ఈరన్న సామాజికవేత్త మరియు రాజకీయ విశ్లేషకులు %VHPS% సంఘం సలహాదారుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు

# మంత్రాలయంలో యదేచ్చగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి - తహశీల్దార్ కు వినతి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మంత్రాలయం : – డిసెంబర్ 12 శుక్రవారం
మంత్రాలయ పుణ్యక్షేత్రంలోని తుంగభద్ర నదిలో ఇసుకను యదేచ్చగా అక్రమార్కులు అధికార పార్టీల అండ దండలతోనే అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే, అరికట్టాల్సిన రెవెన్యూ శాఖ, మైనింగ్ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసి, చూడనట్లుగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల రంగన్న అలియాస్ నేపాల్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షులు చార్లెస్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్ లు కలిసి తహసిల్దార్ రమాదేవి కు వినతి పత్రం అందించారు. ఇసుక బకాసురులు ఒక ట్రిప్పు 4000 నుండి 5000 వరకు అక్రమ ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంటే అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో నిలిచిపోయారని ప్రజలు చర్చించుకుంటున్నారని వారు అన్నారు. అక్రమదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అక్రమ ఇసుక ట్రాక్టర్ లపై అధికారులు వాటాలు పంచుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇందులో నాయకులకు కూడా వాటాలు వెళుతున్నాయని, అందుకే రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ, మైనింగ్ అధికారులు చూసి, చూడనట్లు వ్యవరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ జీతం ను పక్కన పెట్టి అక్రమ సొమ్ముకు అలవాటు పడి అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారని, ఇలాంటి వాటిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి తుంగభద్ర నదిని సందర్శించి అధికారులు పై సస్పెండ్ వేటు వేయాలని, అలాగే ఇసుక బకాసురల నుండి తుంగభద్ర నదిని, మరియు భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇటీవల ఇసుక అక్రమదారులపై పాత్రికేయులు నిజాన్ని నిర్భయంగా రాస్తున్న వారిపై అక్రమ ఇసుకదారులు బెదిరించి, దాడి చేయడానికి ప్రయత్నం చేశారంటే ఇసుక అక్రమదారులు ఎంత బరితెగించారో అర్థం అవుతోందని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ఎదుటే పాత్రికేయులను బెదిరించిన పోలీసు అధికారులు పట్టించుకోలేక పోతున్నారంటే అక్రమ ఇసుకదారులు వారికీ మమ్ముళ్ల ఎంత ముట్ట చొప్పుతున్నారో ఇంటే అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇవ్వన్నీ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయినా కూడా పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోవు వేసివి కాలంలో మంత్రాలయం, కలుదేవకుంట, చిలకలడోన కు తుంగభద్ర నది నుండి నీరు సరఫరా అవుతుందని ఇసుక అక్రమార్కులు ఇసుకను తోడేస్తే భూగర్భ జలాల అడుగంటిపోతున్నాయని, తాగు నీటి సరఫరా నిలిచిపోతే గ్రామాలకు తాగునీటి కష్టాలు మొదలు అవుతాయని వారు అన్నారు. తమరు మండల మేజిస్ట్రేట్ అయినందున ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని వారు వినతి పత్రం అందచేశారు.

# సేంద్రీయ ఎరువులతో సస్య రక్షణ చర్యలు!

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 12**



మండలంలోని పోలకల్ గ్రామంలో రబీ సీజన్లో సాగు చేసిన శనగ పంటలో ఇండి గ్యాప్ పొలంబడి ఎవాల్యుయేటర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇండ్ గ్యాప్ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం 30 మంది రైతుల సమూహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.దీనిలో ముఖ్యంగా ఎలాంటి పురుగు ఎరువులు వినియోగించకుండా కేవలం సేంద్రీయ ఎరువులతో సస్యరక్షణ చర్యల ద్వారా ఈ యొక్క పొలంబడి కార్యక్రమం జరుగుతుంది అని తెలియజేశారు.అదేవిధంగా రైతులకు మంచి అవగాహన కల్పిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే ఈ పొలంబడి కార్యక్రమంలో పాల్గొని,ప్రతి రైతు ఈ విధానాన్ని అవలంబించాలని తెలియజేశారు.పొలం బడిలో పండించినటువంటి పంటకు మంచి దిగుబడి అదే విధంగా నాణ్యమైనటువంటి మార్కెటింగ్ సదుపాయము ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.రాధ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ ఇండి గ్యాప్ పొలంబడిని ఉపయోగించుకొని సాగు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈవోలు శిరీష మరియు హిమబిందు, వివిఏ లలిత రైతులు సోమప్ప, సీమోను, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా తుగ్గలి నాగేంద్ర

## ఉత్తర్వులు జారీ చేసిన తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం.

**తుగ్గలి:ఉత్తేజిత న్యూస్**



: కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా తుగ్గలి నాగేంద్రను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి గురువారం రోజున ఉత్తర్వులు జారీ అయ్యాయి.గత తెలుగుదేశం ప్రభుత్వంలో తుగ్గలి నాగేంద్రను శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ గా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలను అప్పగించారు.అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వంలో ఆయన సేవలను గుర్తించి ఒంగోలు,మార్కాపురం నియోజకవర్గ అబ్జర్వర్ గా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా తుగ్గలి నాగేంద్రను కూటమి ప్రభుత్వం నియమించింది.అంతేకాక రాష్ట్రంలోని బద్వేలు నియోజకవర్గ అబ్జర్వర్ గా కుటుంబ ప్రభుత్వం తుగ్గలి నాగేంద్ర ను నియమించింది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి కర్నూలు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా తుగ్గలి నాగేంద్రను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా తుగ్గలి నాగేంద్ర ను ఎన్నిక చేసినందుకు నియోజకవర్గ పరిధిలోని గల పలువురు నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న వారికి తగిన గౌరవం ఉంటుందని పలువురు తెలియజేశారు. తనను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి కు,పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబుకు,పత్తికొండ నియోజకవర్గం కూటమి ప్రభుత్వ నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమాయకుల రైతులను ఆసరుగా చేసుకుని మోసం చేస్తూ పెట్రేగిపోతున్న నకిలీ విత్తనాల కంపెనీలును సీజ్ చేయాలని తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత**



లిగోనెగండ్లలో డిసెంబర్ 12 శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో నకిలీ మొక్కజొన్న విత్తనాలను అమ్ముకుని రైతులు నిలువునా మోసం చేస్తున్న కావేరి సీడు విత్తనాలు ఈ కంపెనీని వెంటనే సీజ్ చేయాలని తాసిల్దార్ రాజేశ్వర్ గారికి వినతి పత్రం సమర్పించారు మొక్కజొన్న సీడ్ నకిలీ విత్తనాల వల్ల మోసపోయిన కౌలు రైతుల పొలాలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులునష్టపోయిన కౌలు రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు ఇచ్చి రైతులను మోసం చేసిన కావేరి మొక్కజొన్న సీడ్స్ కంపెనీ నీ సీజ్ చేయాలి:%జూ×% ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి వి మద్దిలేటి నాయుడు మండల కార్యదర్శి శ్రీ రాములు తాలూకా కార్యదర్శి మాలిక్ సహకార దర్శి శివకుమార్ బి లింగన్న నరసన్న బొబ్బిలి బి లింగమయ్య రాముడు నాగరాజు ఇనూస్ఎం నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఆదోని జిల్లా ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమ ఆగదు

మొదట రోజు దీక్షలో కూర్చున్న సుంకేశ్వరీ గ్రామస్తులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




. ఎమ్మిగనూరు డిసెంబర్ 12 శుక్రవారం ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలుపుమేరకు మంత్రాలయంలో మొదటి రోజు సుంకేశ్వరి గ్రామస్తులు స్వామినాథం, బాల స్వాముల ఆధ్వర్యంలో 20 మంది కూర్చున్నారు, దీక్షకు మద్దతుగా మంత్రాలయం దళిత సంఘ నాయకులు కయ్యూను , సుందరం, యోబు నెపోలియన్ రాయలసీమ సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, వై ఎన్ రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్ బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా సాధన సమితి అధ్యక్షులు శేషాద్రి వీహెచ్పీఎస్ అధ్యక్షులు ఆర్ సత్యనారాయణ రెడ్డి , ఏపీ సి ఎల్ సి జిల్లా ఉపాధ్యక్షులు కే గణేష్, బీసీ నాయకులు బతకన్నా, ఎమ్మిగనూరు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, ఆదోని జేఏసీ నాయకులు కామ్లు గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమన్న, బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, బీఎస్పీ బోయ కన్వీనర్ బోయ రవికుమార్, బీసీ సంఘ నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు ఆటో యూనియన్ నాయకులు రాజు, బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్న , వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ లీడర్ మహబూబ్,మాల మానాడు నాయకులు గడ్డం హుసేని తదితర సంఘ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అమ్రేష్ మాట్లాడుతూ ఆదోని డివిజన్ పశ్చిమ ప్రాంతం వలసలు నివారణ ప్రాజెక్టుల నిర్మాణం విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగైన వైద్యం మెరుగైన రోడ్ల నిర్మాణం ప్రజలకు అందుబాటులో రావాలంటే జిల్లాతోనే సాధ్యమని అన్నారు, తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని అన్నారు. ఈ దీక్షకు రాజకీయ, వామపక్ష పార్టీలు వివిధ సంఘ నాయకులు ప్రజలు అందరూ మద్దతుగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాసు కుమార్ రాజు రాజేష్ లోకేష్ దేవా చిన్న బాలస్వామి ఆదామ్ కుమారస్వామి నరసింహస్వామి వీర ప్రతాపరెడ్డి మరియు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తా! ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదర్

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 12**



మండలంలో కొన్ని రోజుల క్రితం త్రాగునీటి సమస్య కోసం సి.బెళగల్ పంచాయతీ గ్రామ ప్రజలు మా కాలనీకి త్రాగునీటి సమస్యను తీర్చాలని ఎంపీడీవో రాణెమ్మకు వినతి పత్రాన్ని ఇవ్వగా కర్నూల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.బెళగల్ గ్రామపంచాయతీలో పర్యటించి, తాగునీటి సమస్యను 15 రోజుల్లో పరిష్కరించి త్రాగు నీటిని అందిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఇఇ ఎండి ఖాన్, ఏఇ గోనె నాయక్, గ్రామ సర్పంచ్ పాండురంగన్న, పంచాయతీ అభివృద్ధి అధికారి శ్యామలమ్మ పాల్గొన్నారు.




# 14న డిఈఎఫ్ "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" సభను జయప్రదం చేయండి.


- రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 12**

శుక్రవారం జిల్లా "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ ఆదివారం డిఈఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని" శ్రీ కుర్ణీ కళ్యాణ మండపం" లో జరగబోయే "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" సభకు జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ తప్పకుండా రావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం వెంకటేష్, ఇస్మాయిల్, రంజాన్, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో "సఖి వన్ స్టాప్ సెంటర్" భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 12.**



మహిళల భద్రత మరియు సంక్షేమమే ధ్యేయంగా, తిరుపతిలో నూతనంగా నిర్మించనున్న "సఖి వన్ స్టాప్ సెంటర్" (%One Stop Centre%) భవన నిర్మాణానికి నేడు తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన (%Foundation Stone Laying%) చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలవడానికి, వారికి అవసరమైన న్యాయ, వైద్య మరియు కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కింద అందించడానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళా సాధికారత మరియు రక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాకాధికారిణి వసంత బాయి , పి ఆర్ ఈ ఈ, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణమంజరి , నోడల్ ఆఫీసర్ వాసంతి, మరియు వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం

హీరో మోటో కార్ప్ సంస్థ హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం టీటీడీకి విరాళంగా అందించింది.

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 12.**



ఆ సంస్థ ప్రతినిధులు శ్రీ విజయ్ కన్నన్, శ్రీ గణేష్ కుమార్ లు శ్రీవారి ఆలయం వద్ద వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను ఆలయ పేష్కార్ శ్రీ రామ కృష్ణకు అందజేశారు.

ఉత్తేజిత దినపత్రిక


# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేధో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని దేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..



యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు.యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది. గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని



వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర సమస్యలు.. మూత్ర వసర్జన సరిగ్గా





లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!

శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.



మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుంద్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు – కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.



గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువ్కెన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.



# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షును పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.



గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.


బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి..



తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.

తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే– వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.







# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!









పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.

విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజువారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ఎఎజూశ్రీష్ట్రఎతీశీఆఎఖఎ ంఎఎజూ–ౕశీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.

# ఇందిరమ్మ చీరల్లో కమిషన్ల కక్కుర్తి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు

వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమిషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించిన సర్పంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీల అమలులో విఫలమయ్యారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పేరుతో ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం

గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం చేసిందన్నారు. రైతు బంధు, భరోసా పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి సర్పంచి అభ్యర్థి ప్లలెల పావనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బియ్యాల నళినీదేవి, మాజీ సర్పంచి ఫీర్నాకి రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్, సోమేశ్వర్ రావు, ధీరజ్ రావు, పలువురు పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికలను మించి స్థానిక ఎన్నికల ప్రచారం

**హామీలను గుప్పిస్తూ...సొంత ఎజెండాలతో కరపత్రాలు**

**తొలవిడతలో రాత్రివేళ్లలోనూ ఓట్లు అభ్యర్థన**

ఆదిలాబాద్: గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం ముగియడంతో రాత్రి వేళల్లో నేరుగా కలుసుకుని ఓటును అభ్యర్థించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది.

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించండి

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

మంచిర్యాల: బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాండూర్ మండలం బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ మద్దతు తీసుకొని పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం మంగళవారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు.బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన వాగ్దానాలు మర్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మరోమారు బూటకపు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దుర్గం చిన్నయ్య కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యల వల్ల కాంగ్రెస్ సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## వడ్డమాను గ్రమంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్

మంత్రి నారాయణకు రైతుల అంగీకారం

అమరావతి:రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు.

# తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయన్నారు. ప్రజలంతా తనిఖీలకు సహకరించి.. ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# మత్తు ఇంజెక్షన్ల వ్యవహారంలో పురోగతి

ప్రైవేట్ డాక్టర్ల మత్తు వ్యాపారం గుర్తింపు

హైదరాబాద్: హైదరాబాద్ నగర పరిధిలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మత్తు ఇంజెక్షన్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మత్తుకోసం అనస్తీషియా తీసుకుని ఇద్దరు డ్రైవర్లు మృతిచెందడంతో పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. రోగులకు ఇవ్వాల్సిన డోసు కంటే ఎక్కువ మోతాదులో మత్తు ఇచ్చినందువల్లే వారు మృతిచెందినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు ఆటోడ్రైవర్లు ఆటోలనే కుప్పకూలి మరణించడంతో.. ఈ వ్యవహారంపై పోలీసులు లోతుగా విశ్లేషించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇంజెక్షన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై పలు ఆధారాలు సేకరించారు. రోగులకు చికిత్స చేసేందుకు వాడాల్సిన మత్తు ఇంజెక్షన్లను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ జైపాల్ రెడ్డి బహిరంగ మార్కెట్లో అక్రమంగా అమ్ముతున్నాడు. అతడి వద్ద నుంచి ఈ ప్రమాదకర ఇంజెక్షన్లు బయటకు వెళ్లినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ వ్యవహారంలో మరో ఆసుపత్రికి చెందిన ఇంకో వైద్యుడి పాత్ర కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. ఇరువురూ కలిసి అక్రమంగా అనస్తీషియా ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు.. ఇద్దరినీ అరెస్ట్ చేశారు. ఆసుపత్రుల్లో నిల్వ ఉన్న ఔషధాలను దారిమళ్లించి.. మత్తుకు అలవాటుపడిన వారికి అమ్ముతూ వ్యాపారం సాగిస్తున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సల సమయంలో మాత్రమే వినియోగించాల్సిన ఇంజెక్షన్లను ఇలా బహిరంగంగా అమ్మడంతోనే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నారు పోలీసులు.

# వెండి బంగారమవుతోంది

**బంగారంతో పోటీ పడుతున్న ధరలు**

**సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు**



న్యూఢిల్లీ: నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.


ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.

# ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్




న్యూఢిల్లీ: కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ౧÷÷-లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

ఉత్తేజిత దినపత్రిక


# ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ



పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.


జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి.

ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

# భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

## దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగనున్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానీల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం



ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు.

గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీతం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# బంగారం, వెండి ధరల దూకుడు

## రెండు లక్షలకు చేరువలో కిలో వెండి

న్యూఢిల్లీ: దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.



# నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు

## 15 నుంచి జనవరి 11 వరకు అమలు

చెన్నై: చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది.మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం(ఔజీసజీబజూబీసజీప)లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.





# చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

## లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

న్యూఢిల్లీ: దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

# కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**హైదరాబాద్:** తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు.


దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడతానంటూ కవిత స్పష్టం చేశారు.

# అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

## నార్వేలో ప్రత్యక్షమై..మద్దతుదారులకు అభివాదం

## తల్లి తరఫున ఓస్లోలో అవార్డు స్వీకరించిన కూతురు

న్యూఢిల్లీ:ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినీ మచాడో అజ్ఞాతం వీడారు. దాదాపు ఏడాది పాటూ అజ్ఞాతంలో ఉన్న ఆమె తాజాగా నార్వేలో ప్రత్యక్షమయ్యారు. నార్వేలోని ఓ హోటల్ వద్ద బహిరంగంగా కనిపించారు. ఈ మేరకు తన మద్దతుదారులకు అభివాదం చేశారు. కాగా, ఈ ఏడాది నోబెల్ బహుమతి మచాడోను వరించిన విషయం తెలిసిందే. బుధవారం నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మచాడో హాజరుకాలేదు. దీంతో ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించారు. ఇక ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే మచాడో అజ్ఞాతం వీడి పబ్లిక్‌లోకి వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వెనెజువెలాలో మదురో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి మచాడో సారథ్యం వహిస్తున్నారు. ఆమె బెదిరింపులను ఎదుర్కోవడమే కాక అరెస్టు కూడా అయ్యారు. ప్రయాణ నిషేధాలను, రాజకీయ వేధింపులను ఎన్నో ఎదుర్కొన్నారు. ఇన్ని కష్టాలను తట్టుకుని కూడా ఆమె వెనెజువెలాలోనే ఉండి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకుండా నిషేధం విధించారు. తమదే నిజమైన విజయమని ప్రతిపక్షం ప్రకటించుకున్నప్పటికీ మదురో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలైన మచాడో 2013లో సహవ్యవస్థాపకురాలిగా వెంటే వెనెజువెలా పేరిట ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని జాతీయ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.




# సినిమా నిర్మాణం ఎవరి ఇష్టం వారిదే

## అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు.

నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.



# త్రివిక్రమ్–వెంటకటేశ్ కాంబో

## ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు






త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి–అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం –3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.




## అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా

టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ప్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల–సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య–బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.

## బేబమ్మ డ్యాన్స్.. ఇది ఎవరు గుర్తించలేదే..!

కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల ఉప్పెన సినిమాతో తెలుగులో సూపర్ హిట్ అందుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి తెలుగులో వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తుండగా కోలీవుడ్ లో మాత్రం అమ్మడికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ కార్తితో వా వాతియార్ సినిమా చేసింది కృతి శెట్టి. ఈ సినిమాను తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్ తో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ఈవెంట్ లో కార్తి కృతి శెట్టిపై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు.

కృతి శెట్టిలోని ఆ టాలెంట్..

కార్తి మాత్రం కృతి శెట్టిలోని ఆ టాలెంట్ గుర్తించాడు. ఈవెంట్ లో మాట్లాడుతూ కృతి శెట్టి డ్యాన్స్ బాగా చేస్తుందని. తనతో మాత్రం సెకండ్ మీటర్ లో చేయి మిగతా 3, 4 ఇంటి దగ్గర పెట్టిరా అని చెప్పానని సరదాగా మాట్లాడారు కార్తి. కృతి శెట్టి యాక్టింగ్ గురించి అందరు చెప్పారు కానీ ఆమె డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ఇలా చెప్పలేదు. అందరు అమ్మడి రోల్స్ మీద రొటీన్ అంటూ కామెంట్ చేయడమే కానీ ఆమెలోని ఈ డ్యాన్స్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయట్లేదు.

కనీసం కృతి శెట్టి డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ప్రస్తావించిన సందర్భాలు లేవు. కానీ కార్తి స్పెసిఫిక్ గా కృతి శెట్టి డ్యాన్స్ గురించి చెప్పడంతో అందరు కృతిలోని ఈ టాలెంట్ ని మన వాళ్లు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. కృతి శెట్టి కోలీవుడ్ ప్రయత్నాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. వా వాతియార్ తో పాటు రవి మోహన్ తో జినీ, ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె చేస్తుంది కృతి శెట్టి.

డ్యాన్స్ ప్రధానంగా కృతికి అవకాశాలు..

అన్నగారు వస్తారు సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది కృతి శెట్టి. మరి కార్తి చెప్పినట్టుగా ఆమె డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ బాగుంటే మాత్రం తెలుగులో డ్యాన్స్ ప్రధానంగా అయినా కృతికి అవకాశాలు ఇస్తారేమో చూడాలి. కృతి శెట్టి కూడా తెలుగులో మళ్లీ బిజీ అవ్వాలని తెగ ప్రయత్నాలు చేస్తుంది. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఐతే ఆ టైంలో అన్ని వర్క్ అవుట్ అవుతాయనే ఉద్దేశ్యంతోనే కృతి శెట్టి ఆ సినిమాలు చేసింది. ఐతే బ్యాడ్ లక్ వల్ల సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. ఐతే కోలీవుడ్ లో మాత్రం ఈసారి పక్కండి ప్లానింగ్ తో వెళ్తుంది కృతి శెట్టి. కార్తి సినిమా హిట్ పడితే అక్కడ బోణీ తెరిచినట్టే. ఇక ప్రదీప్ లాంటి యూత్ హీరోతో నటించడం తో తమిళ్ లో ఆమెకు మరిన్ని ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు.

# 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' రెండో సీజన్ రెడీ




భారత స్వాతంత్ర్య పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' తన రెండో సీజన్‌తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్‌తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్‌ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు. అలాగే కీలకమైన కలకత్తాను పాకిస్థాన్‌లో కలపకుండా ఎలా అడ్డుకున్నారు. చారిత్రక నగరం అయిన లాహోర్‌ని ఎలా వదులుకున్నారు అనేది ఇందులో ఆసక్తికరంగా సాగింది. మొదటి సీజన్ భారీ విజయం అందుకున్న నేపథ్యంలో దేశ నిర్మాణంలో మన నాయకులు పడిన శ్రమను తెలుసుకోవాలనుకునే చరిత్ర అభిమానుల్లో సీజన్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# వారణాసిలో యుగయుగాల చరిత్ర

**ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్**

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది.చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు.ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్ఫియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది.స్ఫియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్ఫియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

## దుమ్మురేపుతున్న మమ్ముట్టి సినిమా



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.